# జ్వలిత కౌసల్య

అనుమాండ్ల భూమయ్య



# జ్వలిత కౌసల్య

ఆచార్య అనుమాండ్ల భూమయ్య
ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.
ఉపాధ్యక్షులు
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము

శ్రీ మనస్వినీ ప్రచురణలు
వరంగల్లు

**JWALITHA KOUSALYA**
*(Padya Kavyam)*
by
***Prof. Anumandla Bhoomaiah***

| | | | |
|---|---|---|---|
| First Edition | : | January | 1999 |
| Second Edition | : | February | 2004 |
| Third Edition | : | January | 2006 |
| Fourth Edition | : | August | 2011 |

Copies: 1000

©Poet

Rs.50/-
$ 8

*For copies*
**A. MANASWINI DEVI**
5-11 -581, Vidyaranyapuri
WARANGAL - 506 009
Phone: 0870-2570045

Navodaya Book House
Opp: Arya Samaj Mandir
Kachiguda, Hyderabad

Vishalandhra Book House
and its branches

*Cover Design:* **BAPU**

*Printed by*
Madhavi Graphics
Hyderabad - 47.
Ph : 9908001724

# నాలుగవ ముద్రణ కోసం

1999 నాటి ఈ జ్వలిత కౌసల్య కావ్యం పాఠకుల మన్నన లందుకొని నాలుగవ ముద్రణను పొందుతున్నందుకు సంతోషంగా ఉంది.

ఒక మాట –

మొన్న ఈ మధ్య తన 'ఆలాపన' (హైద్రాబాదు) సంస్థ ద్వారా శ్రీమతి శారదారెడ్డిగారు ఈ కావ్యాన్ని ఆడియో సి.డి. రూపంగా శ్రోతలకు సమర్పించినారు. ఆమె కంఠమాధుర్యం విశేషమైంది. శ్రీ అమలాపురం కన్నారావుగారు స్వరకల్పన చేసి గానం చేసినారు. దేశ విదేశాల శ్రోతల మన్ననలందుకొన్న ఈ ఇద్దరు గానం చేసిన ఈ పద్యాలు సహృదయులకు మరింత చేరువయినాయి. వారికి నా కృతజ్ఞతలు. ఆడియో సి.డి.ని రూపొందించిన శ్రీమతి శారదారెడ్డిగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

పాఠకులతోపాటు శ్రోతలకు కూడ ఈ విధంగా అందుబాటులోనికి వచ్చిన కావ్యమిప్పుడు నాలుగవ ముద్రణగా వెలువరింపబడుతుంది.

అంత వేదనను అనుభవించిన కౌసల్యకు చెమ్మగిల్లిన కళ్లతో నమస్కరిస్తున్నాను. మహర్షి వాల్మీకికి శతకోటి వందనాలు.

19 – 8 – 2011

**అనుమాండ్ల భూమయ్య**

**ఆచార్య పేర్వారం జగన్నాథం**
మాజీ వైస్ ఛాన్స్‌లర్
తెలుగు విశ్వవిద్యాలయం

1-8-120, మిథిలానగర్,
బాలసముద్రం, హనుమకొండ,
వరంగల్ - 506 001

# జ్వలిత కౌసల్య - అంతర్వీక్షణ

శ్రీమద్రామాయణం భారతీయులకు పరమపవిత్రమైన గ్రంథం. అందులోని పాత్రలలో భారత ప్రజలు మమేకమవుతారు. వాళ్ళని దైవాంశ సంభూతులుగా ఆరాధిస్తారు. ఆదర్శంగా భావిస్తారు. రామాయణ కథ భారతీయుల నరనరాల్లో ఇమిడి పోయి ఉన్నది. కొందరు అందులోని నీరస సన్నివేశాల్ని కానీ అప్రధానపాత్రల్ని కానీ కావ్య వస్తువుగా స్వీకరించి రసరమణీయకాలైన కావ్యాలల్లి తృప్తి పొందుతారు. తమ తమ అవగాహనా పరిధిలో కథకు మెరుగులు దిద్దుతారు. మరికొందరేమో తమ శిల్ప నైపుణ్యంతో పాత్రల్ని ఉన్నతీకరించడమో, ఉదాత్తీకరించడమో చేస్తారు. ఏది చేసినా మౌలిక వస్తుతత్వానికి వ్యతిరేకంగా చేయరు. ఇదంతా ఆయా కవుల సంస్కారాన్ని బట్టీ పరంపరాగత సంప్రదాయ బలాన్ని బట్టి జరుగుతుంటుంది.

ఆధునిక కాలంలో కొందరు కవులు రామాయణ పాత్రల్ని ప్రధాన వస్తువుగా స్వీకరించి వాటిని ఉన్నతీకరించే ప్రయత్నం చేసినారు. అలాంటి వాళ్లలో కాటూరి వెంకటేశ్వరరావు ప్రముఖుడు. ఆయన తన “పౌలస్త్య హృదయం” అనే లఘు కావ్యంలో రావణ పాత్రను ఒక రాక్షస రాజుగా కాక, అందరూ భావిస్తున్నట్లు పరమ కిరాతకుడు గానూ కాక, ఒక మహాభాగవతోత్తమునిగా, రామభక్తునిగా తీర్చి దిద్దినాడు. అందులో రావణుడు తొందరగా రామునిచే హతుడై పరమాత్ముని సాన్నిధ్యాన్ని చేరగోరే మహాయోగిగా దర్శనమిస్తాడు. అట్లాగే జాషువా, కరుణశ్రీ లాంటి కవులు కొందరు పౌరాణిక పాత్రలను ఆధునిక భావజాల వలయంలోకి తెచ్చి చిత్రించినారు. ఆధునిక వాతావరణంలో నిలబెట్టినారు. మరి కొందరేమో ఇందుకు భిన్నంగా, రామాయణ సందేశ సంవాదానికి విరుద్ధంగా, మౌలికవస్తుతత్వాన్ని విచ్ఛిన్నం చేస్తూ పాత్రల్ని సృజించి ఏటికెదురీదినారు. ఇలాంటి వాళ్ళలో నార్ల వెంకటేశ్వరరావు, ముద్దు కృష్ణవంటి వాళ్లున్నారు. మరొకాయన ఉన్నాడు. ఆయన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి. ఈయన పౌరాణిక పాత్రల్ని నిర్మించుకొని బ్రాహ్మణాధిక్యతనూ, పురాణాల హేతుకతనూ ప్రశ్నించినాడు. ఇక చలం

సరే సరి. ఆయన పౌరాణిక పాత్రల్ని తన స్వేచ్ఛాకామ విశృంఖలతకు పావులుగా వాడుకున్నాడు. ఈ వైఖరి భారతీయుల మనోభావాల్ని నొప్పించేది. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని వికృతీకరించేది. కనుకనే ప్రజలు వాటిని తిరస్కరించినారు.

ఆచార్య అనుమాండ్ల భూమయ్య గారిటీవల రచించిన "జ్వలిత కౌసల్య" అనే పద్యకావ్యం మొదట్లో నేను ఉదాహరించిన వాటికోవలోకి వస్తుంది. ఈయన కౌసల్య పాత్రను తీసుకోవడానికొక కారణమున్నది. రామాయణ కథలో కొన్ని మలుపులున్నాయి. వాటిలో మొదటిది విశ్వామిత్రుడు తన యాగ సంరక్షణకోసం రామలక్ష్మణులను ఆశ్రమానికి తీసుకెళ్లడం. రెండవది కైకేయి భర్త తనకిచ్చిన రెండు వరాలలో రాముని యౌవరాజ పట్టాభిషేకాన్ని భగ్నం చేసి, అతన్ని పదునాలుగు సంవత్సరాలు అరణ్యవాసానికి పంపడం. ఇది అన్నింటికంటే ముఖ్యమైన మలుపు. కథకు ఆయువు పట్టులాంటిది. అందుకే భూమయ్య గారు తన కావ్యానికి ఈ మలుపునే కేంద్రంగా స్వీకరించినారు. ఈ కావ్యంలో కథంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. కౌసల్య మాటలతో ఉత్తేజితుడైన రాముణ్ణి మనముందు నిలబెట్టడమే భూమయ్యగారు సాధించదలచుకున్న ప్రయోజనం. అదే కావ్య సందేశం కూడా.

భూమయ్య గా రింతకు ముందు "వేయినదుల వెలుగు", "వెలుగునగల హంస", "అగ్నివృక్షం" వంటి పద్యకావ్యాల్ని కూడా రచించినారు. ఐతే వాటికీ ఈ "జ్వలిత కౌసల్య"కూ వస్తువులో తేడా ఉన్నది. మొదటి మూడు కావ్యాల్లోనూ కథ కానీ కథాంశం కానీ లేదు. కవి దేవీసాక్షాత్కారం కోసం, ఆమె కరుణాకటాక్షం కోసం పడిన వేదన వస్తువుగా ఉన్నది. ఆధ్యాత్మికపరమైన ఆత్మానుభూతి కవితాత్మకంగా వర్ణితమైంది. ఒక్కొక్క పద్యం ఒక్కొక్క రసగుళికలా ఉంటుంది. ఐతే ఈ "జ్వలిత కౌసల్య"లో ఒకానొక కథాంశమున్నది. పాత్రలున్నాయి. అవి రామాయణాంతర్గతమైన పాత్రలని వేరే తెలుపవలసిన పనిలేదు.

కౌసల్య తన సపత్నులవల్ల కలిగిన అవహేళనల్నీ, భర్తవల్ల జరుగుచున్న నిరాదరణనూ అనుభవిస్తూ ఎంతో మనోవేదనకు గురై ఉంటుంది. లేక లేక తన కడుపున పుట్టిన శ్రీరామచంద్రున్ని చూసి ఈ దుఃఖాన్నంతా మరచిపోతుంది. ఈలోగా రామచంద్రుని యువరాజు పట్టాభిషేకవార్త విని ఎంతో ఆనందిస్తుంటుంది. అదే సమయంలో దశరథుడు కైకేయికిచ్చిన వరం కారణంగా, యువరాజు పట్టాభిషేకం జరుగకపోగా తండ్రి ఆజ్ఞ ప్రకారం రాముడు వనవాసానికి బయలుదేరుతాడు. బయలుదేరేముందు తల్లి అనుమతి పొందడానికి కౌసల్య మేడకు వెళ్లుతాడు. రాముడామెకీ విషయం తెలిపినాడో లేదో కౌసల్య

'స్వర్గమున నుండి పడిన దేవతయ వోలె నేల పడిపోతుంది' వెంటనే తేరుకొని అంతః పురంలో తనకు జరుగుతున్న పరాభవాన్నంతా రామునికి నివేదిస్తుంది. అప్పటి దాకా ఆమెలో ఎంతో పరాభవాగ్ని రగులుతున్నా ఎవ్వరితోనూ చెప్పుకున్నా ఆదరించే వాళ్లుంటారన్న నమ్మకం ఆమెకు లేదు. కాని ఇప్పుడు తన కుమారునికి జరుగుతున్న అన్యాయం ఘోరమైంది. ఇంతవరకూ తననెంత పరాభవించినా పట్టపురాణి అయి ఉండి కూడా ఓర్చుకున్నది. కాని ఇప్పటి పరిస్థితి వేరు. తనకు లేక లేక కలిగిన ముద్దుల కుమారుని యువరాజు పట్టాభిషేకం భగ్నం కావడమే కాక, పదునాలుగు సంవత్సరాలు వనవాసం చేయవలసి వస్తున్నది. ఇది కౌసల్యకు భరింపరాని దుఃఖ హేతువైంది. అందుకే తన మనోవేదన నంతా రామునికి నివేదిస్తూ –

*భర్త ప్రేమలేని పరితాప మొక వైపు*
*మరొక వైపు సపత్నులమాట, లివి భ*
*రింపలేక నేనుండగా ఇపుడు నీ వ*
*న గమనమొకటి తోడయ్యె నాకు తండ్రి*

అంటూ విలపిస్తుంది. కౌసల్య ఇట్లా తనకు గల దుఃఖహేతువుల్ని వివరిస్తూంటే రాముడు వీటన్నింటికీ మూలహేతువేదో ఆలోచిస్తుంటాడు. ఈ విషయాన్ని కవి వాచ్యం చేయదుకానీ పాత్రల సంభాషణల ద్వారా, కథాగమనంద్వారా మనం ఊహించవచ్చు. చివరికి కౌసల్య "కాలమింక నా గళమున బడిన కాలనాగొ ఏమొ" అంటూ తనకిక భవిష్యత్తు శూన్యమేనంటుంది. ఇదంతా అనుభవించాలని బ్రహ్మ విషముతో తన నుదుట వ్రాసినాడేమో అంటూ బాధపడుతుంది. ఇంతలో లక్ష్మణు డక్కడికి వస్తాడు. దుఃఖిస్తున్న కౌసల్యను చూసి తండ్రిపై ఉగ్రుడవుతాడు. రాముడడవికి పోవలదని వారిస్తాడు. అన్న కోసం ఏమైనా చేస్తానంటాడు. చివరికి తండ్రిని కూడా బంధిస్తానంటాడు. "అన్నకు ఆపద సంభవింప నే నగ్నిని దూకెద ముందుగనే" అంటూ లక్ష్మణుడు తన కన్నపై గల అచంచలభక్తి గౌరవాలను ప్రదర్శిస్తాడు. ఇక్కడ కవి లక్ష్మణుని ప్రవేశపెట్టడం ఔచిత్యభరితంగా ఉన్నది. కథాగమనంలో కొంత ఉత్సుకత కలిగించేదిగా ఉన్నది. లేకుంటే కథ రెండే పాత్రలతో నీరసస్థాయికి చేరి ఉండేది. ఐతే లక్ష్మణుని మాటలు కౌసల్యకు రుచిస్తాయి. అప్పుడామె –

*జన్మనిచ్చియు ఆపైన శక్తినిచ్చి*
*నట్టి తల్లి పిదపనే గదయ్య తండ్రి*
*ఆర్తురాలిని నినువీడి అడవికింక*
*వెడలవలదయ్య నా మాట విను మొకింత*

అంటూ లక్ష్మణుని సమర్థిస్తూ మాట్లాడుతుంది. అంతేకాక తండ్రికన్న తల్లే గొప్పదన్న ధర్మసూత్రాన్ని కూడా ప్రతిపాదిస్తుంది. ఒకవేళ అడవికి వెళ్లడం తప్పదను కుంటే తనను కూడా వెంట తీసుకుపోవలిసిందిగా కౌసల్య వాదిస్తుంది. ఐనా శ్రీరామచంద్రుడు అందులకియ్యకొనడు. ఇంట తండ్రినొక్కని జేసి తనవెంటరావలదని వాదిస్తాడు. చివరికి –

*గడచినట్టి కాలమ్మేదొ గడచిపోయె*
*తండ్రి తప్పొప్పు లివి యని తలపలేను*
*ఏ పరిస్థితు లెట్లు రానిమ్ము నాకు*
*ఒక్క సీతయే ఈ జన్మకున్న భార్య.*

అంటూ రాముడు ప్రతిజ్ఞ చేసేసరికి కౌసల్య దుఃఖమంతా తొలగిపోతుంది. 'ఏదొ పరిమళామృత పుష్పమింత సాగివచ్చి కౌసల్య శిరసుపై విచ్చుకొని'నట్లైంది. కౌసల్యకు జరిగిన పరాభవమేదో జరిగిపోయింది. తన కాలం చెల్లింది. కాని తన కోడలైన సీతకే దుర్గతి కలుగకూడదన్నది కౌసల్య అంతర్గత భావం. దీన్ని కవి వాచ్యం చేయడు. ఇది రాముని ప్రతిజ్ఞతో నెరవేరింది. అందుకే కౌసల్యకు –

*ఆకసపు గంగ వచ్చి ముందాగినట్లు*
*భూమి మల్లె పూదోటయై మురిసినట్లు*
*తల్లి కౌసల్య ఒకరీతి తనయుజూడ*
*సూర్యు డుదయించె శ్రీరాము చూడ్కులందు.*

ఇట్లా కథా కథనంలోనూ పాత్రచిత్రణలోనూ డా॥ అనుమాండ్ల భూమయ్యగారు తనదైన శిల్ప నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ "జ్వలిత కౌసల్య"నొక ధ్వని కావ్యంగా మలచినాడు. అందుకాయన్ని మనసారా అభినందిస్తున్నాను.

**ఆచార్య పేర్వారం జగన్నాథం**

# కైకేయి వరం



# కైకేయి వరం

తండ్రి పిలిపింపగా పినతల్లిమేడ
జేరి, ఆ కైక పల్కుల చేదు మ్రింగి
తల్లి అనుమతి నడవికి తరలిపోవ
వచ్చె రాముడు కౌసల్య భవనమునకు

స్వాగతింప తన కెదురువచ్చినట్టి
తల్లి పాదమ్ములకు మ్రొక్కె ధర్మమూర్తి
రామచంద్రుండు, కౌసల్య రాము నెత్తి
శిరము మూర్కొనె కౌగిటజేర్చి; అంత –

ఎప్పుడో గతకాల మందున
ఇచ్చినాడట తండ్రి కైకకు
వరములను రెండింటి, నిప్పుడు
మరువ కిటు లడిగెన్,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=664**

* * *